క్లుప్తంగా

అవగాహన లేకుండా మాట్లాడితే సహించం

నిజామాబాద్‌నాగారం: తన రాజకీయ లబ్ధి కోసం పేద రెడ్లకు నష్టం జరిగేలా మాట్లాడిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రెడ్లు కేవలం 5 శాతం ఉన్నారని అవగాహన లేకుండా జీవన్‌రెడ్డి మాట్లాడటం సరికాదని ఆయన పేర్కొన్నారు.

రోడ్డుపై ఏర్పడ్డ గుంతల పూడ్చివేత



ఇందల్వాయి: మండలంలోని తిర్మన్‌పల్లి, రాంపూర్ మార్గంలో నూతనంగా నిర్మించిన గిరిజన గురుకుల బాలికల కళాశాలతో పాటు కేజీబీవీ పాఠశాలకు వెళ్లే రహదారిపై గుంతలను తిర్మన్‌పల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో మట్టిపోసి గుంతలను పూడ్చివేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల అభ్యర్థన మేరకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టినట్లు ఎంపీటీసీ చింతల దాసు తెలిపారు.

టీడీపీ హయాంలోనే పేదలకు న్యాయం



ఖలీల్‌వాడి: దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హయాంలోనే పేదలకు రూ.2లకు కిలో బియ్యం పథకం ప్రవేశ పెట్టారని నిజామాబాద్ అర్బన్ టీడీపీ ఇన్‌చార్జి వినోద్‌కుమార్ అన్నారు. ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన స్థానిక 13వ డివిజన్ సారంగాపూర్ ఏరియాలో మైనారిటీ నాయకుడు ఫిరోజ్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. బంగారు తెలంగాణ చేస్తా అని చెప్పిన కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబ కబంధహస్తాల్లో బంధించాడని మండిపడ్డారు. కార్యక్రమంలో కల్లేడ గంగాధర్, మైనారిటీ అధ్యక్షుడు అహ్మద్, శంకర్ ముదిరాజ్, అర్సపల్లి అశోక్, నవాతే నర్సయ్య, ఖలీమ్, ఇమ్రాన్ చాహుష్, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ భవన పనులు ప్రారంభం



సిరికొండ: మండలంలోని సర్పల్లి తండా గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి సర్పంచ్ వసంత చందర్‌నాయక్ బుధవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బన్నాజీ, కవిత, లస్కర్, వీడీసీ చైర్మన్ దేవిజి, వైస్ చైర్మన్ చందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘానికి నిధులు



నిజామాబాద్‌నాగారం: నగరంలోని బాల హనుమాన్ మున్నూరు కాపు సంఘానికి రూ.10 లక్షలు నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు బుధవారం అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా సంఘం సభ్యులకు నిధుల మంజూరు ప్రతిని అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు బొల్లం నరేందర్, కటకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంపై దృష్టి సారించాలి



ఖలీల్‌వాడి: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న వారి సంక్షేమంపై దృష్టి సారించాలని నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జానీరెడ్డికి జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం చైర్మన్ మాయవార్ రాజేశ్వర్ సూచించారు. ఈ మేరకు ఆయన బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు.

పాలకులు నిర్లక్ష్యం వీడాలి

- ప్రభుత్వం స్పందించకపోతే సమ్మె మరింత ఉధృతం
- పంచాయతీ కార్మికుల సమ్మెలో పలువురు నాయకులు



మోపాల్‌లో ర్యాలీగా వెళ్తున్న పంచాయతీ కార్మికులు

మోపాల్: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ స్పందించకపోతే సమ్మె ఉధృతం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ హెచ్చరించారు. బుధవారం మోపాల్‌లో కార్మికులకు మద్దతుగా రాస్తారోకో నిర్వహించారు. కార్మికుల సమ్మెతో పారిశుధ్య పనులు చేపట్టక గ్రామీణ ప్రాంతాలు అపరిశుభ్రంగా తయారయ్యాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయితీ మండల అధ్యక్షులు ధర్మానంద్, మండల నాయకులు సవిత, శ్రీనివాస్, ప్రదీప్, గంగామణి, తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి: పంచాయతీ కార్మికుల సమస్యలపై అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటం చేయాలని సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా రాష్ట్ర నాయకులు వి. ప్రభాకర్ పిలుపునిచ్చారు. ధర్పల్లిలో సమ్మె చేస్తున్న కార్మికులకు ఆయన మద్దతు తెలిపారు. సమస్యల కోసం కార్మికులు సమ్మె చేస్తుంటే తొలగిస్తామని ప్రభుత్వం బెదిరించడం సిగ్గుచేటు అన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వెంకన్న, ప్రజాపంథా ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి దేవారం, ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, నాయకులు రమేష్, రాజేశ్వర్, బాబన్న తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.ప్రభాకర్ హెచ్చరించారు. డిచ్‌పల్లిలో కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. పంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తూ శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు. కార్మికుల ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మురళి, కిషన్, వెంకన్న, సాయాగౌడ్, మోహన్, కార్మికులు ముత్తన్న, గంగాధర్, భూమయ్య, రవి, రాజేందర్, అశోక్, శ్యాంసన్, దుర్గ, భారతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: ఉద్యోగ భద్రత కల్పించే వరకు సమ్మె విరమించేది లేదని పంచాయతీ కార్మికులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జేఏసీ మండల అధ్యక్షుడు నవీన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి భానుచందర్, ఉపాధ్యక్షుడు గంగాధర్, గోపి, గున్నమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



జక్రాన్‌పల్లిలో సమ్మెలో పాల్గొన్న జీపీ కార్మికులు



ధర్పల్లిలో..



డిచ్‌పల్లిలో..



కలిగోట్ చెక్ డ్యాంపై నుంచి పొంగిపొర్లుతున్న వరద నీరు

పొంగుతున్న వాగులు

జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మండలంలోని కలిగోట్, చింతలూర్ గ్రామాల మధ్య పెద్ద వాగులో నిర్మించిన చెక్ డ్యాంపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మనోహరాబాద్ కలిగోట్ గ్రామాల మధ్య రొద్దం వాగు పొంగిపొర్లుతోంది. కొలిప్యాక్ చెక్ డ్యాం సైతం పూర్తిగా నిండి ఉప్పొంగి ప్రవహిస్తోంది. వాగులు వంకలు ప్రవహిస్తున్నాయి. పడకల్ చెరువు పూర్తిగా నిండి నిండుకుండలా మారింది. అలుగుపై నుంచి వరద నీరు ప్రవహిస్తున్నాయి.



పడకల్ చెరువు అలుగు..

సమాచారం..

నేడు పుస్తకావిష్కరణ



కవయిత్రి ప్రణవి

నిజామాబాద్ సిటీ: జిల్లాకు చెందిన యువ కవయిత్రి మాదాస్త ప్రణవి రచించిన తొలి కవిత సంపుటి 'పాలకంకులు' పుస్తకాన్ని తెలంగాణ సారస్వత పరిషత్తులో గురువారం డాక్టర్ సుద్దాల అశోక్ తేజ ఆవిష్కరించనున్నారు. ప్రణవి రచించిన తొలి కవితా సంపుటి 'పాలకంకులు' పుస్తకాన్ని సుశీలా నారాయణరెడ్డి స్మారక ట్రస్టు ప్రచురించింది. ఈ ఏడాది మాదాస్త ప్రణవి రాసిన 'పాలకంకులు' కవితా సంపుటి ఎంపిక కావడం పట్ల హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్, ఇందూర్ కవులు అభినందించారు.

శిథిలావస్థలో ఉన్న ఇళ్లను ఖాళీ చేయాలి



నరహరి, టౌన్ సీఐ

ఖలీల్‌వాడి: భారీ వర్షాల నేపథ్యంలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లను ఖాళీ చేయాలని టౌన్ సీఐ నరహరి నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. లోతట్టు ప్రాంతాలలో ఉండే ఇళ్లల్లోకి వర్షపు నీరు రాకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. నాలాలు, చెరువులు, వాగుల వద్దకు వెళ్లొద్దని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఉంటేనే బయటకు రావాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. అదేవిధంగా రెండవ టౌన్ ఎస్సై అశోక్ 87126 59838, మూడవ టౌన్ ఎస్సై ప్రవీణ్ 87126 58839, నాలుగవ టౌన్ ఎస్సై సంజీవ్ 87126 59840, టౌన్ సీఐ నరహరి 87126 59836 నంబర్లకు కూడా ఫోన్ చేసి సమాచారం ఇవ్వొచ్చని సూచించారు.

సాహూ మహరాజ్‌కు నివాళి



సాహూ మహరాజ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

తెయూ (డిచ్‌పల్లి): కొల్లాపూర్ సామ్రాజ్యానికి అధిపతిగా రాజర్షి సాహూ మహరాజ్ అన్ని వర్గాల అభివృద్ధి కోసం సామాజిక న్యాయం పాటించారని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం తెలంగాణ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సాహూ మహరాజ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. సాహూ మహరాజ్ చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సాహో మహరాజ్ తన రాజ్యంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ఉచిత నిర్బంద విద్య అమలు చేసి, బడుగు, బలహీన వర్గాల కోసం 50 శాతం పైగా రిజర్వేషన్లు అమలు చేసి ఆయా వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు సూర్య, సాయిబాబా, సాయిపవన్, మల్లేష్, శ్రీనివాస్, రాఘవేంద్ర, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి ఘనంగా వీడ్కోలు

మోపాల్ (నిజామాబాద్‌రూరల్): బదిలీపై వెళ్తున్న నిజామాబాద్ రూరల్ ఎస్సై జి.మహేష్‌ను బుధవారం సర్పంచుల ఫోరం సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అందరి సహకారంతోనే విధులు సక్రమంగా నిర్వహించినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఆయన స్థానంలో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎల్. రాము మాట్లాడుతూ తనకు కూడా అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఇందూరు సిద్ధార్థ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మొచ్చ శ్రీనివాస్, కో ఆప్షన్ అజీమ్, బాడ్సి సొసైటీ చైర్మన్ మోహన్‌రెడ్డి, నరేష్ నాయక్, ముత్యంరెడ్డి, ఏఎస్ఐలు దయాళ్‌సింగ్, రమేష్ బాబు తదతరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం



నిజామాబాద్‌నాగారం: మణిపూర్‌లో జరుగుతున్న దమనకాండకు వ్యతిరేకంగా బుధవారం బీఎస్పీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసిన నిరసన వ్యక్తం చేశారు. అనంతరం నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జి నీరడి లక్ష్మణ్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో తెగల మధ్య జరుగుతున్న హింసను అరికట్టేందుకు మణిపూర్ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం విఫలం కావడం వల్లే అక్కడ ప్రజలపై దాడులు జరుగుతున్నాయని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు ఎడ్ల రాము, లాల్ సింగ్ చౌహన్, షకీల్ అహ్మద్ , శృతి, శ్యామ్, జఫ్ఫార్, వినాయత్, సుధాకర్, బి.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారం కోసం ఘర్షణలు సరికాదు



సిరికొండ: అధికారం కోసం మణిపూర్ రాష్ట్రంలో ఘర్షణలు సృష్టించడం సరికాదని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు వి ప్రభాకర్ అన్నారు. బుధవారం సిరికొండలో మణిపూర్ ఘటనపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు దేవరాం, రామకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవి, బాబన్న, రమేష్, నర్సింగ్, సంజీవ్, సాయారెడ్డి, అనీస్, మనోజ్ పాల్గొన్నారు.

అందుబాటులో ఉండాలి



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన జగదీష్ చందర్ బుధవారం నిజామాబాద్‌లో ఇన్‌చార్జి సీపీ ప్రవీణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రజలకు 24 గంటలూ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని ఇన్‌చార్జి సీపీ సూచించారు.

బాధ్యతలు స్వీకరించిన ఏఎస్‌వో

సుభాష్‌నగర్: పౌరసరఫరాల శాఖ ఏఎస్‌వోగా వెంకటేశ్వర్లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన కామారెడ్డి జిల్లా నుంచి బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారం రోజుల పాటు సెలవులో వెళ్లారు.

బస్ డిపోను పూర్తి స్థాయిలో ప్రారంభించాలి



భీమ్‌గల్: భీమ్‌గల్ బస్ డిపో ప్రారంభించే విషయమై బీఆర్ఎస్ నాయకులు డ్రామాలు ఆడకుండా పూర్తిస్థాయిలో పునః ప్రారంభించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్ డిమాండ్ చేశారు. భీమ్‌గల్‌లో బుధవారం బీజేపీ నాయకుల తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ 1994 లో ప్రారంభించిన బస్‌డిపోను నష్టాల పేరుతో మూసివేశారన్నారు. డిపోను పునః ప్రారంభిస్తా మని గత అసెంబ్లీ ఎన్నికల్లో వేముల ప్రశాంత్‌రెడ్డి హామీ ఇచ్చినా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. స్పందించకపోతే పెద్ద ఎత్తున ధర్నా నిర్వహి స్తామన్నారు. నాయకులు మహిపాల్, కనికరం మధు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



చెక్కులు పంపిణీ చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా

నిజామాబాద్‌నాగారం: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా పేర్కొన్నారు. మంగళవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో 18 మంది లబ్ధిదారులకు రూ. 6.81 లక్షల విలువ చేసే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. అత్యవసర సమయాల్లో ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వారికి సీఎంఆర్‌ఎఫ్ వరం అన్నారు. నగర మేయర్ దండు నీతూ కిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాశ్, యెనుగందుల మురళి పాల్గొన్నారు.

ఇందల్వాయి: ఎల్లారెడ్డిపల్లె గ్రామానికి చెందిన గొల్ల నర్సయ్య, చీల నర్సయ్య, గోసంగి దుర్గయ్య, గోసంగి శంకర్‌కు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సర్పంచ్ గుర్రం నరేష్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ పంపిణీ చేశారు.

పీడీలు సభ్యత్వం తీసుకోవాలి



మాట్లాడుతున్న చైర్మన్ సంజీవ్‌రెడ్డి

నిజామాబాద్‌నాగారం: వ్యాయామ ఉపాధ్యాయ (పీడీ) సమస్యలను పరిష్కరించేందుకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయులు అందరూ సభ్యత్వ నమోదు చేయించుకోవాలని సూచించారు. వ్యాయామ ఉపాధ్యాయ సంఘ భవనానికి స్థలం సేకరించి భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విద్యాసాగర్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు అనిల్, గౌరవ అధ్యక్షుడు సురేందర్, కోశాధికారి రాజేందర్, కార్యవర్గ సభ్యులు సంగీతరావు, సునీత, అనురాధ, ఆశాజ్యోతి, నరేంద్ర చారి, గంగా మోహన్, రాజేష్, శ్యామ్, సురేష్ పాల్గొన్నారు.

బ్యూటీపార్లర్ కోర్సుతో ఉపాధి



ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ శాంసన్‌ను సత్కరిస్తున్న ఆర్‌ఎస్‌ఈటీఐ డైరెక్టర్ శ్రీనివాస్

డిచ్‌పల్లి: బ్యూటీపార్లర్ కోర్సుకు మార్కెట్‌లో ఎంతో డిమాండ్ ఉందని, కోర్సు పూర్తి చేసిన తర్వాత స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందని ఎస్‌బీఐ సీనియర్ మేనేజర్ శాంసన్ అన్నారు. ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ (ఆర్‌ఎస్‌ఈటీఐ) అధ్వర్యంలో బ్యూటీపార్లర్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. వాటి నిర్వహణ ద్వారా పలువురు ఆర్థికంగా స్థిరపడ్డారని సంస్థ డైరెక్టర్ సుంకం శ్రీనివాస్ తెలిపారు. శిక్షణ అనంతరం బ్యాంక్‌ల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. అనంతరం చీఫ్ మేనేజర్‌ను సన్మానించారు. ఫ్యాకల్టీ రామకృష్ణ, నవీన్, రంజిత్, భాగ్యలక్ష్మీ, ప్రణీత పాల్గొన్నారు.



బ్యూటీపార్లర్ కోర్సుకు హాజరైన మహిళలు

వర్షానికి కూలిన ఇల్లు



డిచ్‌పల్లి: వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో ఇళ్లు కూలిపోయాయి. బుధవారం నడిపల్లిలోని గాంధీనగర్ కాలనీలో ప్రభాకర్‌కు చెందిన నివాస ఇల్లు పాక్షికంగా కూలింది.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,050	వెండి (కిలో)	77,600
22 క్యారెట్స్	56,153		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	700

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	110	130	గాజరుగడ్డ	40	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	70	100
బీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	10	20	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	70	100	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	50	70
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	30	50	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	60	80			

- ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఓపెన్‌హైమర్ (ఇంగ్లీష్)-10.10, 7.00, 10.30 సామజవరగమన(తెలుగు)-1.30, 4.30
స్క్రీన్-2	బేబి-2023(తెలుగు)-10.00, 4.40 ఓపెన్‌హైమర్ (ఇంగ్లీష్) - 1.10 హిడింబ(తెలుగు)-7.40 సామజవరగమన(తెలుగు)-10.30
స్క్రీన్-3	బేబి-2023(తెలుగు) - 1.00, 7.30, 10.40 ఓపెన్‌హైమర్ (ఇంగ్లీష్) - 4.00

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	బార్బీ (ఇంగ్లీష్) - 10.35 హెర్‌చాప్టర్-1 (తెలుగు)-1.15 బేబి(తెలుగు)- 3.40,7.10, 10.40
స్క్రీన్-2	ఓపెన్ హైమర్ (ఇంగ్లీష్) -10.30, 2.30, 6.30, 10.30
స్క్రీన్-3	బేబి(తెలుగు)-10.40 బార్బీ(ఇంగ్లీష్)-2.10,7.40 అన్నపూర్ణ ఫొటో స్టూడియో - 4.50 మిషన్ ఇంపాజిబుల్(ఇంగ్లీష్)-10.20
స్క్రీన్-4	హత్య(తెలుగు)-10.50 7.30 సామజవరగమన(తెలుగు)-1.35 హిడింబ(తెలుగు)-4.35,10.15
దేవి	మహావీరుడు (తెలుగు)
నటరాజ్	హత్య (తెలుగు)
లలితామహల్	సామజవరగమన(తెలుగు)
విజయ్	బేబి